విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 09, మార్చి 2024

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నంద్యాల: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు మౌలాలి పేర్కొన్నారు. జిల్లానూ తన రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా

ఎన్నికైన శివశంకర్ గోపాలకృష్ణ నంద్యాల డిఇఓను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పలు ఉపాధ్యాయ సమస్యలపై జిల్లా విద్యా శాఖ అధికారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మౌలాలి, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్, నంద్యాల మండల బాధ్యులు శ్రీనివాసులు నరసింహారావు ఎయిడెడ్ ప్రసాద్,గోస్పాడు మండల బాధ్యులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి-సివిల్ జడ్జి తంగమణి

విశాలాంధ్ర-డోన్: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సివిల్ జడ్జి తంగమణి, ప్రభుత్వ వైద్యశాల గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య శిల్పా, జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీల పట్ల వివక్షత పెరుగుతున్నదని మహిళల హక్కులకు రక్షణ కరువైందని, నేటి స్త్రీ సమాజంలో అన్ని విధాలుగా అణిచి వేతలకు గురవుతుందని తెలిపారు. అత్తమామలతో వేధింపులు భర్త వేధింపులు పెరిగిపోతున్నాయని గృహహింస రోజురోజుకి పెరిగిపోతుందన్నారు. ఈనేపథ్యంలోనే న్యాయస్థానాలు మహిళలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను లైంగిక వేధింపులను గృహహింస నిరోధించడానికి న్యాయ స్థానాలు మహిళల రక్షణ కొరకై 498 ఎ గృహహింస నిరోధక చట్టాన్ని తెచ్చిందని వారు గుర్తు చేశారు. మహిళలు తమకు జరిగే అన్యాయాన్ని నిర్భయంగా

ఎదుర్కోవాలని తమరక్షణ కొరకు న్యాయస్థానాలను ఆశ్రయించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీ మహిళా సంఘం నాయకురాలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షమీంబేగం, ఏపీ మహిళా సమైక్య మండల కార్యదర్శి హసీనా, అమృతరెడ్డి ప్రమీల, షబానా లక్ష్మీదేవి, దమంతి,మున్సిపల్ కౌన్సిలర్ వి.సుంకయ్య, సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్, పట్టణ కార్యదర్శి బి.నారాయణ, మాధవి, సూర్య, పద్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో సీపీఐ పార్టీ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీ సభ్యులైన భవన నిర్మాణ కార్మికుడు పాలిష్ కట్టర్ నజీర్ (38) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచాడు. నజీర్ పాలిష్ కట్టర్‌గా పనిచేస్తూ జీవించే వాడని, ఇతనికి భార్య సైదాబీ, ఇద్దరు కూతుళ్ళు,ఒక కుమారుడు ఉన్నారని, సిమెంట్ నగర్ భవన నిర్మాణ కార్మికులు అందరూ కలిసి అతని కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 8,500 లు అందించినట్లు, ఆగ్రామ ఏఐటీయూసీ నాయకులు సూర్య చంద్ర తెలిపారు. అనుబంధం ఏఐటీయూసీ సభ్యులు నజీర్ భౌతికకాయానికి నివాలులర్పించిన అనంతరం వారు

మాట్లాడుతూ చిన్న వయసులోనే మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ కోరారు. నజీర్ కుటుంబానికి ఆర్థికసాయం అందించిన వారిలో ఏఐటీయూసీ సభ్యులు ఇమ్మానుయేల్, మద్దిలేటి, షేక్షావలి, సుల్తాన్, తదితరులున్నారు.

హర హర మహాదేవ..శంభో శంకర..!

నేత్రపర్వం.. ప్రభోత్సవం

- నందివాహనంపై దర్శనమిచ్చిన శివపార్వతులు
- శివనామస్మరణతో మారుమోగుతున్న శ్రీగిరిరులు

విశాలాంధ్ర-శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి అమ్మవార్లు నంది వాహనసేవలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం సాయంకాలం నేత్రపర్వంగా ప్రభోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నందివాహనంపై వేయించింపజేసి గ్రామోత్సవం కనులపండువగా గావించారు. ఈగ్రామోత్సవంలో భక్తులు స్వామి అమ్మవార్లకు అడుగడుగునా కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు భక్తుల ఆధ్యాత్మిక శివనామస్మరణతో శ్రీశైల పురవీధులు మారుమోగాయి. గ్రామోత్సవంలో కళాకారులు చేసే విన్యాసాలు భక్తులనుఎంతగానో ఆకట్టుకున్నాయి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేశ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకున్నారు. పవిత్ర పాతాళ గంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లో వేచి ఉన్నారుభక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేయడంతో పాటు భక్తులందరికీ కూడా సంతృప్తికరమైన దర్శనాల అందించేలా చర్యలు చేపట్టారు. ఎప్పటి కప్పుడు ఆలయ కార్యనిర్వహణాధికారి డి పెద్దిరాజు క్యూలైన్లో పర్యవేక్షిస్తూ అధికారుల సమన్వయంతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్వామి అమ్మవార్ల దర్శనం సంతృప్తికరంగా కలిగేలాగా చూస్తున్నారు. ఎస్పీ రఘు వీరారెడ్డి వాహనాల పార్కింగ్ ప్రదేశాలు భక్తులకు అందుతున్న సేవలు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా ట్రాఫిక్ చర్యలు దగ్గరుండి పర్యవేక్షిస్తూ అధికారుల సమన్వయంతో భక్తుల వాహనాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలుతో భక్తుల వాహ నాలు సాఫీగా శ్రీశైలం వచ్చేందుకు శ్రీశైలం నుండి వెళ్లేందుకు చర్యలను ఎప్పటి కప్పుడు పరివేక్షిస్తున్నారు.

పాగాలంకరణ, స్వామి అమ్మవార్ల కళ్యాణం

మహాశివరాత్రిపర్వదినం పురస్కరించుకుని స్వామి వారి గోపురానికి పాగాలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం.ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన ఒక చేనేత వ్యక్తి ఏడాది పాటు నేసిన నులుపోగులతో పాగాలంకరణ చేయడం జరుగుతుంది. పృథ్వి వెంకటేశ్వర్లు ప్రతియేటా ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ ఏడాది ఆయనకు అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో ఆయన కుమారుడు సుబ్బారావు మొదటిసారిగా పాగాలంకరణ చేయనున్నారు. పాగాలంకరణ కోసం భక్తులతో పాటు శివదీక్ష స్వాములు పెద్దఎత్తున ఆలయ ప్రాంగణంలోకి చేరారు. పాగాలంకరణ అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం వేద పండితులు నిర్వహి స్తారు. స్వామి అమ్మవార్ల కళ్యాణము తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.అనంతరం 42 రోజులుగా అకుంతిత దీక్షలో ఉన్న శివదీక్ష స్వాములు తాము ధరించిన మాలలు గురుస్వాముల ద్వారా దీక్ష విరమణ చేస్తారు. శనివారం సాయంత్రం స్వామి అమ్మవార్లను రథము ఉంచి శ్రీశైల పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని అధికారుల అంచనా.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-డోన్ రూరల్ : వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెూమియోపతి వైద్యురాలు డా.మాధవి పేర్కొన్నారు. శివరాత్రి పురస్కరించుకొని స్థానిక ముక్తేశ్వరఆలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వేసవిలో ఎక్కువ నీరుతాగటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని డా.మాధవి తెలిపారు. 160 మందికి హెూమియో మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపు నందు రుక్మిణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ అంతర్జాతీయ దినోత్సవం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్లలో శుక్రవారం స్థానిక గాంధీనగర్ మహిళా టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్‌కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ నాయకురాలు జులేఖాభి, లక్ష్మీదేవి, అపర్ణ మాట్లాడుతూ మహిళలు సమాజంలో గౌరవంగా ఉండాలని, కుటుంబంలో మహిళ కీలకమైన వ్యక్తని అన్నారు. స్త్రీలు గౌరవింపబడితేనే సమాజం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు దస్తగిరమ్మ, పద్మావతి, సంధ్యా కుమారి, సుమతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె : మండలంలోని పలుకూరులో ఓం శాంతి ఆశ్రమంలో మహాశివరాత్రి పూజ సందర్భంగా ఓంశాంతి సిస్టర్ సావిత్రి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండంశేషి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గుండం పక్కిరెడ్డి,మండ్ల భూపాల్ రెడ్డి, కాతా వెంకటసుబ్బారెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, కురువ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమ సమాజం ఏర్పడుతుందని కార్మిక శాఖ సహాయ కమిషనర్ బషిరున్నిషాబేగం అన్నారు. శుక్రవారం మండలంలోని రాంకో సిమెంట్ పరిశ్రమ కార్యాలయంలో మి

స్సెస్‌రెడ్డి నాగరాజు, బనగానపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత తదితరులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్ని రంగాల అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. 1908 సం న్యూయార్క్ వీధుల్లో తమహక్కుల సాధన కోసం వేలాదిమంది మహిళలు జరిపిన వీరోచిత పోరాట స్ఫూర్తితో 1975న ఐక్యరాజ్యసమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. లింగ సమానత్వం, మహిళలపై వేధింపులు, సమాజంలో మహిళల పాత్ర, సమానహక్కులపై ప్రతిమహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఇంజేడులో కేంద్ర బలగాల కవాతు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా జిల్లాఎస్పీ రఘు వీరారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని సమస్యాత్మక గ్రామమైన ఇంజేడులో శుక్రవారం కేంద్రబలగాల కవాతు

నిర్వహించారు. వీరి వెంట ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్, ఎస్సై రామాంజనేయరెడ్డి, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఫరీందర్, షరీఫ్ ప్రజలను అప్రమత్తంచేస్తూ రానున్న ఎన్నికల్లో శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

నిరుపేదల కొరకే సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర-డోన్ రూరల్ : నిరుపేదల కొరకే సీఎం రిలీఫ్ ఫండ్ అని

కౌన్సిలర్ నియోజవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ టీఈ దినేష్‌గౌడ్ అన్నారు.సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం వై ఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టారన్నారు. శుక్రవారం దినేష్‌గౌడ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. మహేష్-18 వేలు, షేక్ సోనియా -24 వేలు, వెంకటేశ్వర్లు -14వేలు, మద్దమ్మ -75వేల విలువగల చెక్కులు అందజేసినట్లు గౌడు వెల్లడించారు.

కనుల పండువగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలో ఆయా గ్రామాల్లో భక్తులు శివాలయాలకు చేరుకుని శివపార్వతులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి

మొక్కుబడులను చెల్లించుకున్నారు. మండలంలోని మాయలూరులో శివపార్వతుల కళ్యాణాన్ని వేద పండితులు రవికుమార్ శర్మ, లోకేష్‌లు శాస్త్రోక్తంగా, మంగళ వాయిద్యాల నడుమ, మంత్రోచ్చరణలతో కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.

10న డోన్‌లో గురుకుల ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-డోన్ : ఈనెల 10న డోన్‌లోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేర్ గీత తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆమె కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10న ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు 5వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 4.30 వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు స్టడీ, ఆధార్ తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

యాగంటీశ్వరుడి సన్నిధికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి క్షేత్రంలో పార్వతి పరమేశ్వరులు స్వయంభుగా ఏకశిలపై కొలువై ఉన్న మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న వెలసిన శ్రీఉమామహేశ్వర స్వామి అమ్మవార్లను మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దర్శించుకునేందుకు వేకువజాము జామునుంచే భారీ క్యూలైన్లలో భక్తుల రద్దీ కొనసాగింది. ప్రధాన అర్చకుడు లోకనాథ్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శివ నామస్మరణతో ఆలయ క్షేత్రం మార్మోగింది. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. శివరాత్రి జాగరణలో భక్తులకు వినోదాన్ని అందించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఈవో బి.చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డి, పాలక మండలి సభ్యులు పరవేక్షించారు. సీఐ సుబ్బారావు, ఎస్సై రామిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

పాగాలంకరణకు పటిష్ట ఏర్పాట్లు చేయండి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీశైలం : ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీమల్లికార్జునస్వామి అష్టాదశశక్తి పీఠాలలో ఒకరైన శ్రీ భ్రమరాంబా దేవి అమ్మవారు కలిసివెలిసిన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఈనెల 1 నుండి నుంచి మహాశివ రాత్రి పర్వదినం వరకు దాదాపు 8 లక్షల మంది భక్తులు హాజరై శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పి కె.రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్‌కుమార్ రెడ్డిలు దేవస్థానం కంట్రోల్ రూము నుండి 12 జోన్లుగా విభజించిన శ్రీశైలం క్షేత్రాన్ని పరిశీలిస్తూ ఎక్కడ ఎలాంటి చిన్న సంఘటనలు చోటు చేసుకున్నా నియమించిన ఉన్నతాధికారుల నుంచి వివరాలను తెలుసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల ఉచిత దర్శన క్యూలైన్లు, లడ్డు ప్రసాద కౌంటర్లు, శివదీక్షా శిబిరాలు, ఉద్యానవనాలు తదితర ముఖ్య ప్రదేశాలలో రద్దీ చోటు చేసుకోకుండా తమ సూచనలు ఇవ్వాల్సిందిగా సంబంధాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పారిశుద్ధ్యానికి సంబంధించి అన్ని జోన్లలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ డీపీఓను ఆదేశించారు. క్షేత్రపరిధిలోని అన్ని ప్రాంతాలలో దాదాపు వెయ్యి మందికి పైగా పారిశుధ్య కార్మికులతో మూడు షిఫ్టులలో నిరంతరాయంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా సింటెక్సు ట్యాంకులను ఎప్పటికప్పుడు నీటితో నింపుతూ భక్తులకు అందుబాటులో ఉంచాలని దేవస్థాన అధికారులను ఆదేశించారు. అలాగే శ్రీశైలక్షేత్ర పరిధిలో 13 చోట్ల తాత్కాలిక అత్యవసర ప్రథమచికిత్స కేంద్రాలతో పాటు 30 పడకల ఆసుప్రతి ఏర్పాటు చేసి భక్తులకు కల్పిస్తున్న వైద్యసదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. పాగాలంకరణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై పరిశీలిస్తూ భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దేవస్థాన ఈవోను కలెక్టర్ ఆదేశించారు అలాగే స్వామివార్ల కళ్యాణోత్సవానికి కూడా పటిష్ట ఏర్పాట్లు చేసుకుని భక్తులు వీక్షించేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

జెండాలు జతకట్టినా..ప్రజల గుండెల్లో ఫ్యానే తిరుగుతుంది

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లోఎన్ని పార్టీలు కలిసి వచ్చిన,ఎన్ని జెండాలు జతకట్టిన ఎవరు కలిసి వచ్చిన ప్రజల గుండెల్లో ఫ్యాను గుర్తు స్థిరస్థాయిగా నిలుస్తుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంనందు మీడియా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో రకరకాల జండాలు జతకట్టిన,జనం గుండెల్లో జగనన్న గుర్తే స్థిరస్థాయిగా ఉందని అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లో అలాగే 25 పార్లమెంట్ స్థానాల్లో వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దేందుకు మా బాధ్యతగా భావిస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఇతరులను విమర్శించడం మా కర్తవ్యం కాదన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రధానంగా నంద్యాల నియోజకవర్గాన్ని మాతంద్రి శిల్పా మోహన్ రెడ్డి కులమత పార్టీలకతీతంగా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమ కోసం సొంత నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇతరులను వ్యక్తిగతంగా విమర్శించడం మా లక్ష్యం కాదన్నారు. అందువల్ల మరొకసారి శిల్పా కుటుంబాన్ని ప్రజలందరూ ఆదరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ పాంషావలి, పిఆర్వో మధు, ఖలీల్‌భాష, కానాల కాశీం తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం కృషి చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, తాలూకా యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి సమక్షంలో బిజెపి నేత సింగం భరత్ రెడ్డి శుక్రవారం టీడీపీలో చేరారు. శుక్రవారం స్థానిక ఎస్.వి.ప్యాలస్ వీధిలోని భూమా కుటుంబ పాత నివాసంలో జరిగిన కార్యక్రమంలో సింగం భరత్‌రెడ్డి దంపతులు, తల్లి వెంకట సుబ్బమ్మతో పాటు మరో 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సింగం భరత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో రాజకీయాలు కలుషితం అయ్యాయని ఆయన ఆరోపించారు. భూమా కిషోర్‌రెడ్డి వైసీపీలో చేరడం ఆయనను నమ్ముకొని వెళ్లిన వారిని నట్టేట ముంచాడన్నారు. రాజకీయాల్లో విలువలు పాటించకుండా భూమా కిషోర్‌రెడ్డి వైసీపీలో చేరారన్నారు. నియోజకవర్గ స్థాయి నాయకుని స్థాయి నుండి కార్యకర్త స్థాయికి ఆయన తన రాజకీయ భవిష్యత్తును కోల్పోయాడన్నారు. వర్గ రాజకీయాలు ఆళ్లగడ్డలో జరుగుతున్నాయని మీరు నిర్ణయం తీసుకొని వైసీపీలో చేరడం ఎంతవరకు సబబు అన్నారు. నాలుగు సంవత్సరాలగా బిజెపిలో తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా ఆయన పోటీ చేస్తానని చెప్పి చివరి నిమిషంలో బిజెపి పార్టీపై నెపం పెట్టి వైసీపీలో చేరడం మీరు ఎటువంటి సందేశాలు ఇస్తున్నారని భరత్ విమర్శించారు. తాను టీడీపీ విజయం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ టీడీపీ విధివిధానాలు మా నాయకత్వం నచ్చి సింగం కుటుంబం టీడీపీలోకి రావడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. వీరంతా పాతవారేనని తిరిగి తమ గూటికి చేరడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

భారీగా టీడీపీలోకి వలసలు

విశాలాంధ్ర-బనగానపల్లె : అవుకు మండలం సుంకేసుల గ్రామం నుంచి 115 కుటుంబాలు అధికార వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరి 24 గంటలు గడవక ముందే అదే గ్రామం నుంచి 110 బీసీ కుటుంబాలు వైసీపీ సీనియర్ నాయకుడు కంభం చౌడయ్య, మండల కేంద్రమైన కోవెలకుంట్ల కుమ్మరివీధికి చెందిన వైసీపీ నేతలు మాజీ కో-ఆపరేషన్ నెంబర్ ఖాసిం, బాలకృష్ణల ఆధ్వర్యంలో 30 కుటుంబాలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సైకో పాలన అంతం పలికేందుకు 50 రోజులు సమిష్టిగా పనిచేసి బనగానపల్లె గడ్డపై పసుపు జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు.

ప్రాచీన కళలను పొత్సహించలి

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు, ప్రాచీన కళలను, కళాకారులను పొత్సహించల్సిన అవశ్యకత ప్రతిఒక్కరిపై ఉందని ఆత్మకూరు మున్సిపల్ కో -ఆప్షన్ సభ్యుడు తిరుపతయ్య పేర్కొన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయన కుమారుడు దాత శకునాల శివరామ కృష్ణ యాదవ్ అమలాపురం గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ చెక్క భజన బృందం కు చెందిన 40 మంది కళాకారులకు టీ షర్ట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన జానపద కళలను, కళాకారులను ఆదరించి భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెక్క భజన కళాకారుల గురువు సింగారం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ హెల్ప్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు కేకుకట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఫ్రెండ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషులకు ధీటుగా ముందుకు సాగుతున్నారని వారన్నారు. మహిళలు తల్లిగా ఒక చెల్లిగా ఒక ఉద్యోగినిగా సమాజంలో మహిళలు లేనిదే సృష్టిలేదని సృష్టి లేకపోతే మహిళలే లేరు అని మహిళ లేకపోతే సృష్టే లేదన్నారు. ఏ రంగంలోనైనా మహిళలు ముందడుగులో ఉన్నారని వారన్నారు. నేడు మహిళలు అని రంగాలు రాణిస్తూ పురుషులతో సమానంగా పోటీపడి నిజ జీవితంలో ఎన్నో శిఖరాలను అధిరోహిస్తున్నారని వారన్నారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో మహిళలను సత్కరించారు. డ్వాక్రా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 09, మార్చి 2024

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండలంలోని శ్రీరంగాపురం గ్రామ పరిధిలో ఉన్న పాలుట్ల రంగస్వామి ఆలయం నందు రూ.1.10కోట్లతో అభివృద్ధి పనులకు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండనియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, నియోజకవర్గంయువ నాయ కులు కంగాటిరామ్మోహన్రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథరెడ్డి, శ్రీరంగాపురం, గూటుపల్లె గ్రామాల సర్పంచలు, అధికారులు, వైకాపా నాయకులతో కలిసిశుక్రవారం భూమి పూజ చేశారు.ఈ నిధులతో ఆలయంలో రాజగోపురం, రహదారి నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు, మండల వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి టీడీపీ పార్టీ కార్యకర్త నాగార్జునగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక 2023లో అక్టోబర్ 3న నాగార్జునగౌడ్(55) గుండె పోటుతో మృతిచెందారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోడుమూరు చేరుకొన్న ఆమెకు స్థానిక కోట్ల విజయభాస్కరరెడ్డి సర్కిల్లో మండల టిడిపి నాయకులు కే.హేమాద్రిరెడ్డి,సిబి లత, కెయి రాంబాబు కే మధుసూదనరెడ్డిల అందరిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం ప్యాలకుర్తి గ్రామానికి బయలుదేరి వెళ్లారు. ముందుగా టిడిపి నాయకులు ఎదురురు విష్ణువర్ధన్ రెడ్డి,టిడిపి కోడుమూరు అభ్యర్థి బొగ్గుల దస్తగిరిల తో కలిసి నాగార్జునగౌడ్ నివాసం చేరుకున్న నారా భువనేశ్వరి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగార్జునగౌడ్ కుటుంబసభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి మండల నాయకులు ఎల్లప్ప నాయుడు,గోపాల్ నాయుడు,రవీంద్ర గౌడ్,కేయి శ్రీనివాసులు గౌడ్,లింగం బాలకృష్ణ, మాబు,చల్లబండ భాష ఇతరులు పాల్గొన్నారు.

వ్యాన్ కింద పడి బాలుడి మృతి

శోకసంద్రంలో తల్లిదండ్రులు...

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన కొరికి ఆనందు కుటుంబం పొట్ట చేతపట్టుకొని బెంగళూరుకు వలస వెళ్లారు. అయితే పని ప్రదేశంలో కొరికి ఆనందు మనవడు దయాకర్ (3) అనే బాలుడు ఆడుకుంటూ వ్యాన్ కిందకు వెళ్లగా వ్యాన్ ముందుకు కదిలి బాలుడిపై వెళ్లింది.దీంతో దయాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కళ్ల ముందే అల్లారు ముద్దుగా చూసుకుంటున్న కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు దేవప్ప, ఉష శుక్రవారం కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ విషయాన్ని చరవాణీ ద్వారా మీడీయాకి సమాచారం ఇచ్చారు. దేవప్ప, ఉష దంపతులకు దయాకర్ లేక లేక పుట్టిన కుమారుడు కావడంతో వారు రోదిస్తున్న తీరు చూపరులను సైతం కంట తడి పెట్టించింది. బాలుడి మరణవార్త తెలియగానే పెద్దకడబూరులోని బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

కర్నూలులో జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్

విశాలాంధ్ర - కర్నూలు : తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 కర్నూల్లో ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్‌ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందనన్నారు.అంతేకాదు ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోందనీ, డ్రామా జూనియర్స్ సీజన్ 7 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోందనీ వెల్లడించారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం జీ తెలుగు అందిస్తోందన్నారు. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్అండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన,అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోందన్నారు. ఈ ఆడిషన్స్ (మార్చి 10న రోజు, మాంటిస్సోరీ సీనియర్ సెకండరీ స్కూల్, కలెక్టర్ ఆఫీస్ వెనుక, కర్నూల్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 4 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9100054301 నెంబర్కి కాల్ చేయవచ్చు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ది ఎమ్మిగనూరు మహిళ అభ్యుదయ సమైక్య సొసైటీ సొసైటీ అధ్యక్షులు ధనలక్ష్మివారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కు ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ మైత్రేయి, డాక్టర్ బాలాజీ,డాక్టర్ శ్రీ చరణ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షులు అడ్వకేట్ ధనలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దాదాపుగా 30 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ భీమేష్, భరత్, భాస్కర్, రఘు, శేఖర్, కళ్యాణ్, సురేష్, నాగార్జున రెడ్డి, వినయ్, భార్గవ్, మన్సూర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కి భారీ షాక్

విశాలాంధ్ర - కల్లూరు : ఓర్వకల్లు మండలం ఉప్పులపాడు గ్రామానికి చెందిన నవ్యాంధ్రప్రదేశ్ జెఏసి అధ్యక్షుడు అయ్యస్వామి,వైసీపీ నాయకుడు రాజు పాటు ల ఆధ్వర్యంలో 100 వైసీపీ కుటుంబాలు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షం లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు శుక్రవారం మాధవి నగర్లోని గౌరు స్వగృహం దగ్గర గౌరు దంపతులు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించి,స్వాగతం పలికారు పార్టీ లో ఈ ఆహ్వానించారు. సెంట్రింగ్ రాజు, కిషోర్,అనిల్,అరుణ్,సురేష్ పవన్ నాగరాజు,బి మారన్న,లక్ష్మన్న వెంకటేశ్వర్లు, మాల ఆయ్య స్వామి,చేరారు.ఈ కార్యక్రమంలో,ఓర్వకల్లు మండల నాయకులు పాలకోలను సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,ఉప్పలపాడు గ్రామ నాయకులు సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ రంగస్వామి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ శ్రీ రాములు, అడ్వకేట్ నాగముని, బుడ్డ బాషా, మగ్బూల్,పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే తన ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయం అని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం గ్రామంలోని ప్రధాన రహదారి వెంబడి, కురువ వీధి మరియు ఆయా కాలనీలలో డ్రైనేజీలలో పూడిక తీయించి చెత్త చెదారాన్ని ఊరి బయట తరలించారు. గ్రామంలోని నిండిపోయిన చెత్త చెదారాన్ని తొలగించి పారిశుధ్యాన్ని నెలకొల్పి, గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేం దుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కల్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం కల్లూరు ఎంపీడీవో కార్యాల ఆవరణంలో మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలంలో ఎంపీపీ ని సన్మానించి కేక్ కట్ చేశారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషులతో సమానంగా పోటీపడి నిజజీవితంలో ఎన్నో శిఖరాలను అధిరోహిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ జెఎసి మహిళా చైర్మన్ టైపిస్టు మల్లేశ్వరి, ఏపీవో మద్దేశ్వరమ్మ, ఈసీ మధుబాబు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు అయ్యిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యజిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రావణి రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జెండాను పి.శ్రావణి రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమానికి మహిళా సమాఖ్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రేణుక అధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రావణి రెడ్డి మాట్లాడుతూ మణిపూర్లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని చెప్పారు. నిమణిపూర్లోని గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగింపులు, సామూహిక అత్యాచారాలు దేశంలో కలకలం రేపాయన్నారు.ప్రధాని మోదీ పాలనలో ఇలాంటి ఘటనలు 10 ఏళ్లలో అనేకం సంభవించాయని,ఏనాడు మహిళల రక్షణ కోసం చట్టాలు తెచ్చిన పాపాన పోలేదని వాపోయారు.దేశాన్ని గుజరాత్ రాష్ట్రంగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారని,ముస్లింలు, హిందువుల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుతున్నారని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపడానికి బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం అర్హత లేదని, మహిళలందరూ ఐక్యమై నరేంద్ర మోడీ పరిపాలనను గద్దె దించడానికి లౌకిక ప్రజాస్వామ్య వాదులతో పాటు మహిళా లోకం అంతా నడుంబిగించాలని ఆమె పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న వైయస్సార్ ప్రభుత్వం కి ఏమాత్రం మహిళల పట్ల చిత్తశుద్ధి లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దిశా చట్టాన్ని తెచ్చారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే భేష్ శరత్ గా 2024 ఎన్నికలలో గెలిచిన తర్వాత బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరణ చేసుకోవాలి సూచించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర జిల్లా నాయకురాలు అవినాభి, సుధాదేవి, పావని, జయమ్మ, వరద, కల్లూరు విజయ, చంద్రకళ, ఆశా బేగం, సోఫియా, సులోచనమ్మ, నాగేంద్ర, ఆందనమ్మ, శైలజ,మహిళలు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర

- అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారు
- తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- కర్నూల్ ఎయిర్ పోర్ట్ లో కేక్ కట్ చేసిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : దేశాభివృద్ధిలో మహిళా పాత్ర కీలకమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కర్నూల్ ఎయిర్ పోర్టులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు నేడు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారన్నారు. అంతేకాక దేశాభివృద్ధి, నిర్మాణం లో మహిళలు అగ్రగామిగా ఉన్నారన్నారు. మహిళలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నేత దివంగత మాజీ ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. తన భర్త చంద్రబాబు నాయుడు కూడా మహిళలను ఆర్థికంగా అత్యున్నత స్థాయిలో ఉంచేందుకు అనేక పథకాలు చేపట్టారన్నారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం ఆమె విమానం లో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, ప్రధాన కార్యదర్శి ఈ సుకన్య దేవి, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి, రాజేశ్వరి, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, కాకరవాడ చిన్న వెంకటస్వామి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిలబస్ పై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : తీసుకువచ్చిన చెడుగుడు సిలబస్తో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప అన్నారు. శుక్రవారం డివిజన్ స్థాయి భవన్లో ముఖ్య నాయకులు సమావేశం సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించిన నాగేంద్రప్ప మాట్లాడుతూ ఏడాదిలో అకాడమీ కరికులం ప్రయోగాలతో కొంతకాలము బైజుస్,టోఫెల్, కొంతకాలం సిబిఎస్ఈ ఇటీవల ఐబి తదితర ప్రయోగాలతో పాఠశాలలో విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్వహించిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య పట్ల ప్రభుత్వం చేస్తున్న ప్రయోగాలకు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు వదిలే ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పుకొచ్చారు. తక్షణమే జీవో నెంబర్ 117ను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయవలసిన సిలబస్ పై సర్కార్ తడబడుతుందన్నారు. మొదటి ఏమో సీబీఎస్ఈ విధానాన్ని పూర్తయిలు అమలు చేయాలని పెట్టుకున్న లక్ష్యాన్ని విఫలమైందన్నారు. రాబోయే అక్కడ మీకు ఇయర్లో ఐపి సిలబస్సే అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసిందని,స్టేట్,సెంట్రల్, ఇంటర్నేషనల్ సిలబస్ అమలు చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఒకే రాష్ట్రంలో మూడు సిలబస్లు ఉంటే విద్యార్థులు ఏ సిలబస్లో చదవాలో తికమక పడతారని, ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై అనేక ప్రశ్నలు తలెత్తుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అసలు సిలబస్ పై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.వి.శ్రీనివాసులు జ్యోతి మూర్తి,నారాయణ,కాశి విశ్వనాథ్ శాస్త్రి,తిమ్మప్ప, శ్రీనివాసులు,అనుమన్న, రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులు ప్రారభం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు మండల పరిధిలోని దేవబెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్ భవనాలను ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చింది.అవినీతికి కానీ, వివక్షతకు కానీ తావు ఇవ్వకూడదని, పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్న ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని, గ్రామ,వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. పింఛన్ కావాలన్నా,రేషన్ కార్డు కావాలన్నా,ఇంటి పట్టాలు కావాలన్నా, తాగునీటి సరఫరా సమస్య ఉన్నా, సివిల్ పనులకు సంబంధించిన పనులు ఉన్నా, వైద్యం కానీ, ఆరోగ్యం కాని, రెవిన్యూ కానీ, భూముల సర్వేకానీ, శిశు సంక్షేమం కానీ, డెయిరీ కానీ,పౌల్టీరు రంగాల సేవలు కానీ,ఇలాంటివెన్నో గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72 గంటలోనే సమస్యను పరిష్కరిస్తార న్నారు. అర్హత ఉన్న ఏఒక్కరూ తమకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందలేదని బాధపడే సమస్య ఇకపై ఉండదన్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం.ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రామ సచివాలయాలు ప్రజలు బాగా సద్వినియోగం చేసుకోవాలి. ఇది ప్రజల ప్రభుత్వం! ప్రజా సంక్షేమమే ఈ ప్రభుత్వ లక్ష్యమ న్నారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి , ఎంపీపీ జి. కేశన్న, గ్రామ సర్పంచ్లు వెంకట్రామిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్ల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మహిళా దినోత్సవాన్ని ఎస్టియు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహిస్తూ శుక్రవారం ఎస్టివ్ భవన్ లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్టియు పట్టణ,మండల అధ్యక్ష,కార్యదర్శులు రామకృష్ణ,సుధాకర్ బాబు,రవి, భీమరాజు,రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప,జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు ప్రధానోపాధ్యాయుడు సత్తన్న తదితరులు మాట్లాడుతూ మానవజాతి సృష్టికి మహిళలు మూలాధారమన్నారు. మహిళలను గౌరవించడం ద్వారా సముచిత స్థానం కల్పిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేవిధంగా అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించడమే కష్టతరంగా ఉందని మనిషి యొక్క ప్రతి దశలోనూ మహిళ యొక్క భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటుందన్నారు.ఎక్కడైతే మహిళలను గౌరవించబడతారో అక్కడ సమాజం సంతోషంగానూ శాంతియుతంగానూ ఉంటుందని చెప్పుకొచ్చారు. మహిళలు భార్య అయినా ఆడపడుచులైన తల్లితో సమానంగా చూసినప్పుడే సమ సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించిన వారు అవుతామన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వీరన్న గౌడ్, రాజా సతీష్,సూర్యుడు, వెంకటేశ్వర్లు,వీరేష్,రామాంజనేయులు,గురురాజా,చిరంజీవి,కోటి పాల్గొన్నారు.

హలో వికలాంగుడా ఛలో విజయవాడ

సిగ్గు సిగ్గు..... ముందస్తు అరెస్టులు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో వికలాంగుల పెన్షన్లను పెంచుతుండే వారని అమ్మ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈరన్న తెలియజేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు వికలాంగుల సంఘం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సింహ గర్జన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, సింహగర్జన కార్యక్రమానికి వెళ్లకుండా వికలాంగుల సంఘం ముఖ్య నాయకులను ముందస్తుగా నోటీసులు అందజేసి అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్యకు వైసిపి ప్రభుత్వం పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ ముందస్తు అరెస్టులను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు లక్షల్లో ఉన్నామని వికలాంగుల పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు మొద్దు నిద్ర పోయిందని విమర్శించారు. అక్రమ అరెస్టులతో వికలాంగుల ఉద్యమాలను ఆపడం సరైన ధోరణి కాదని ఆగ్రహ వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నియంత పాలను సాగిస్తున్నారని కాలం చెల్లి రోజులు దగ్గరలో పడుతున్నాయని విమర్శించారు.

టీడీపీ వీడీ వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని ఆలంకొండ, పెద్దొడ్డి గ్రామల టిడిపి కార్యకర్తలు వైకాపా పార్టీలో పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి,మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి జెడ్పిటిసి కేశ సుభాషిని మండల కన్వీనర్ వెంకటరాముడు సమక్షంలో 40 కుటుంబాలు ఆలంకొండ గ్రామంలో శుక్రవారం చేరారు.వైకాపా పార్టీలో చేరిన వారు పెద్ద కౌలుట్ల, చిన్న కౌలుట్ల, సోమన్న,వీరాంజనేయులు,మునీంద్ర మునిస్వామి,రామాంజ నేయులు,తలారి మాధవ్ కృష్ణ,తలారి రమేష్, తలారి నాయుడు, రామాంజనేయులు సూర్యనారాయణ, పెద్దోడి గ్రామస్తులు తాడూరు వెంకట రాముడు, తాడూరు అశోక్,తాడూరి,ధనుంజయ,ఆంజనేయ, నాగేశ్వరయ్య, సుదర్శన్, దేవేంద్ర వీరితో పాటు మరి కొంతమంది టిడిపిని వదిలి వైకాపా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించింది అన్నారు. టిడిపిలో నుండి వైకాపులో చేరిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంబాలపాడు బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి,సుదర్శన ఆచారి, పెద్దొడ్డి సురేష్, బిల్లా వెంకటేష్, మల్లికార్జున పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీల లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఈనెల 9 10వ తేదీల్లో స్థానిక ఆదర్శ విద్యా మందిరంలో జరగనున్న 52వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పురుషుల ఛాంపియన్షిప్ లోగో ను గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ బి శంకర్ శర్మ ఆవిష్కరించారు.శుక్రవారం స్థానిక గాయత్రి ఎస్టిలోని గురుదత్త క్లినిక్ లో ఏర్పాటుచేసిన ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి. శ్రీనివాసులు, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, క్రీడా సంఘ ప్రతినిధులు టి గంగాధర్, కొండపోగు చిన్న సుంకన్న, నాగ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ పోటీలో నిర్వహణ కష్టతరమని అటువంటి కష్టతరమైన పనిని ఇష్టంతో విజయవంతం చేయడం హర్షనీయమన్నారు. ఇటువంటి పోటీలో పాల్గొని క్రీడాకారుల విద్యా ఉద్యోగాల్లో లభించే అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. వేగవంతమైన క్రీడల్లో హ్యాండ్ బాల్ ను క్రీడాకారులు ఎంచుకోవడం చాలా సంతోషం అన్నారు ఇందులో సంపూర్ణ ఆరోగ్య వికాసానికి అవకాశాలు ఉన్నాయి.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలి

విశాలాంధ్ర - హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు నాయుడు రావాలని మాజీ మండల టిడిపి కన్వీనర్ పి వీరన్న గౌడ అన్నారు. చంద్రబాబు నాయుడు హాయంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రం ఆదోగతి పాల అయిందని ఆరోపించారు . ఆలూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా బి.వీరభద్ర గౌడ్‌కు ఖరారైంది అంటూ శుక్రవారం స్థానిక బస్టాండ్లో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి టిడిపి, జనసేననాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మాజీ మండల టిడిపి కన్వీనర్ పి.వీరన్న గౌడ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ బి వీరభద్ర గౌడకు టిడిపి టికెట్ ను జాతీయ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఖరారు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీ నాయకుడికి గుర్తించి ఎమ్మెల్యే పార్టీ టికెట్ ఇవ్వడం సంతోషమని అన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలో రావడానికి ఆలూరు ఎమ్మెల్యేగా వీరభద్ర గౌడ్ విజయానికి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఎన్నికల్లో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

ADONI MUNICIPALITY
e-procurement Short Tender Notice
Roc.No.39/2023-24-E1 Dated.07-03-2024
Invites Tender Notice under General Funds SAC Funds and 15 th Fc 2022-23
Down Loding Start date and Time : 09-03-2024 @ 4.00 P.M.
Down Loding End date and time : 12-03-2024 @ 3.00 P.M.
For further details the tenderer may visit e-procurement plotform on www.tender.apeprocurement.gov.in or Cell No.98499 06650
Commissioner ,
Adoni Municipality.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 09, మార్చి 2024

బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-చాగలమర్రి: రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆ పార్టీ ఆళ్లగడ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గొట్లూరలో శుక్రవారం బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలు అందజేశారు. టీడీపీ-జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్‌బాష, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు సల్లా నాగరాజు,లక్ష్మీరెడ్డి,ప్రతాపరెడ్డి,కొలిమి షరీఫ్, హనీఫ్, ఖలీల్, జనార్ధన్‌రెడ్డి, సంజన్న, ప్రసాదు, సురేంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, హనీఫ్, రామ్మోహన్, అజీం, కరిముల్లా, అబ్దుల్లా, ఈశ్వర్ రెడ్డి, గఫార్, సురేష్,కుమార్‌రెడ్డి, బాబయ్య, సూర్యం, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన డా.మాచాని సోమనాథ్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : నిజం గెలవాలి యాత్రలో భాగంగా పత్తికొండ నియోజకవర్గంకు విచ్చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని శుక్రవారం ఉదయం ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మాచాని సోమనాథ్ మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచాని సోమనాథ్ నారా భువనేశ్వరితో మాట్లాడుతూ చంద్రన్నను ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గమంతా ప్రజల్లోకి తీసుకెళుతున్న విషయాన్ని వారికి వివరించారు. తన ముత్తాత స్వర్గీయ పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరుకు అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలలో కొనసాగుతున్నానని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మిగనూరులో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై నారా భువనేశ్వరితో చర్చించారు. వారితో పాటు ఉన్న ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాములను కలిసి పరిచయం చేసుకున్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా నారా భువనేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా నారా భువనేశ్వరి డాక్టర్ మాచాని సోమనాథ్ ని అభినందించి, ముందు కెళ్లాలని సూచించారు.

యువకులు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో శుక్ర వారం మాషాఅల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని ఎస్సై జి.పెద్దయ్య నాయుడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మార్చిలోనే ఎండలు తీవ్రంగా ఉన్నాయన్నారు. మండల కేంద్రానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే పల్లె వాసులకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాషా అల్లా గ్రూప్ సభ్యులు కొత్త నీటిట్యాంక్‌ని కొనుగోలు చేసి చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని యువకులు ఎల్లవేళల్లో సేవా కార్యక్రమాల్లో ముందుండాలని వేసవి పూర్తయింతవరకు చలివేంద్రం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ సుభాన్, మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ సంఘం అధ్యక్షుడు చికెన్ మాభాష, ఉపాధ్యక్షుడు భాష, కోశాధికారి శాలి షబ్బీర్, సంఘం నాయకులు కే ఉమర్, కే సుభాన్, జిన్ను నూర్, తాహెర్, శాలి వలి, తదితరులు పాల్గొన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఎస్సై పెద్దయ్య నాయుడును శాలువా కప్పి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

మంత్రోచ్ఛారణతో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

విశాలాంధ్ర - సి.బెళగల్ : మంగళ వాయిద్యాలు మంత్రోచ్ఛరనులతో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సి బెళగల్ బస్టాండ్ ఆవరణంలో ఉన్న విశ్వేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ పరమేశ్వరల కళ్యాణం లో పార్వతీదేవి తరుపున పెళ్లికూతురు బంధువులుగా రాధికా దంపతులు, పరమేశ్వరుని తరపున పెళ్ళికొడుకు బంధువులుగా సిబి తులసి రెడ్డి దంపతులు పెళ్లి పెద్దలుగా కూర్చుని శాస్త్రోక్తంగా మంగళ వాయిద్యాలు మంత్రోచ్చారణలతో వేద పండితులు శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకళ్యాణాన్ని తిలకించడానికి బెళగల్ లోని మహిళలు, పెద్దలు పిల్లలు తదితరులు భారీగా తరలివచ్చి పార్వతీ పరమేశ్వరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

భక్తులకు అల్పాహార విందు

విశాలాంధ్ర - వెల్దుర్తి : బ్రహ్మగుండ పుణ్యక్షేత్రానికి 8వ తేదిన మహాశివరాత్రి జాగరణ సందర్భంగా జిల్లా నలుమూలల నుండే కాక, వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామ వాస్తవ్యులు కీశే. కె.శివారెడ్డి, కీశే. కె. లక్ష్మినారాయణరెడ్డి, కీ.శే. బోయ సాంబశివుడుల జ్ఞాపకార్థం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిచే రాత్రి భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కీశే. కేఈ. మాదన్న కుమారులు మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈకృష్ణమూర్తి, మాజీ మంత్రి కేఈ. ప్రభాకర్,నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కేఈ.శ్యాంబాబుల ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. పూజా డిష్ టీవీ బలరాంగౌడ్, వారిచేబ్రహ్మోత్సవకార్యక్రమాలుప్రసారంచేయనున్నారు.అదేరోజు రాత్రి మండలంలోని కళాకారుల బృందం వారిచే సవమాంకముల ఉచితనాటకం ప్రదర్శించనున్నట్లు పెద్దలు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే శ్రీదేవి, టీడీపీ ఇంచార్జ్ కే.ఈ. శ్యాంబాబులు స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో వెలసిన శ్రీ మల్లికార్జునస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దకడబూరులోని శ్రీ మల్లికార్జునస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయాల్లో ఆలయ పూజారులు స్వాముల వారికి జలాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో శ్రీ మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవారి కల్యాణం కోసం పెళ్లి పందిరి వేశారు. రాత్రి 12 గంటలకు ఆలయ పెద్దలు నరవ రమాకాంతరెడ్డి, నరవ విరూపాక్షిరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మురళిధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రాఘవరెడ్డి, రంగారెడ్డి, కేశవాచారి ఆధ్వర్యంలో అర్చకుల పెళ్లి మంత్రాల మధ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామికి అభిషేకం

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు: మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోనినందవరం మండ లం, గురజాలలో వెలసిన శ్రీ రామ లింగేశ్వ ర స్వామీ దేవాలయంలో గతంలో స్వయంగా శ్రీరాముల వారు ప్రతిష్టించిన ఇసుక సైకత శివలింగాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా బివి జయనాగేశ్వర రెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలందరి కష్టాలు తొలగించి అందరు కూడా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండే విధంగా దీవించాలని నీలకంఠుడిని మనసారా కోరుకున్నారు.

శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

విశాలాంధ్ర-ఆస్పరి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, పూజలు కొనసాగాయి. భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు. మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో కొండల్లో వెలిసిన గిరి క్షేత్రంలో కొలువై ఉండి భక్తులకు ఆరాధ్య దైవమైన పంచలింగేశ్వర స్వామి పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను సాయంత్రం శరత్ చంద్రారెడ్డి ఇంటి నుండి పల్లకిలో బీరప్పడోల్లులు,భజంత్రీలు,నందికొళ్లు, భూ చక్రపు గొడుగులు, కంచుదివిటి, గడస్తంభములతో బయలుదేరి గ్రామోత్సవము జరుపుకుని శ్రీగిరి క్షేత్రానికి చేరుకున్నారు. రాత్రి భక్త ప్రహ్లాద, భూకైలాస నాటక ప్రదర్శన నిర్వహించారు. ఆస్పరిలో భీమలింగేశ్వర స్వామి,పకీరప్ప తాత,అలాగే రామతీర్థం క్షేత్రంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రథోత్సవాన్ని నిర్వహించారు. రాత్రంతా భక్తిశ్రద్ధలతో భక్తి పాటలు, శివజాగరణ చేశారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని అన్ని శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శివరాత్రి సందర్భంగా దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి, హొళగుంద సిద్దేశ్వర స్వామి, భోగేశ్వర స్వామి, దక్షిణామూర్తి స్వామి, పేట బసవన్న స్వామి ఆలయాలను నిర్వాహకులు అన్ని హంగులతో ముస్తాబు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతి, నవగ్రహాలు, దేవి ఆలయాలకు ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఎంతో నియమనిష్టతో ఉపవాస దీక్ష పాటించి సాయంత్రం సిద్ధప్ప కొండపై వెలసిన దీపాన్ని చూసి కటోర ఉపవాసాన్ని దీక్షనువిరమించారు. శివాలయాల నిర్వాహకులు భక్తులకు అన్నపానియాలను అందించారు. పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు రాత్రి భజన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కీర్తన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎస్సై పెద్దయ్య నాయుడు పోలీసు బందోబస్తు నిర్వహించారు.మండలం నుండి శివస్వాములు శ్రీశైలం వెళ్లి శివదీక్షను విరమించారు.

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - నంద్యాల : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు లేని రంగమంటూ లేదని, మహిళలు సాధికారత సాధించినపుడే సమాజం, రాష్ట్రం, దేశం పురోభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే శిల్పా సతీమణి శిల్పామహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ శివారులోని పరివర్తన లైఫ్ సెంటర్ నందు రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగిని రవిసింగారెడ్డి హాజరై కేక్ కట్చేసి ప్రారంభించారు. అనంతరం నాగిని రవి సింగారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించారని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. తనను శిల్పా కుటుంబంలో ఒక మహిళగా చూడరని తన మామ మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి ఒక కొడుకుగా చూసుకుంటారని, మహిళలకున్న ధైర్యం, సహనం, ఓర్పు మగవారికి ఉండదని, మహిళలు కుటుంబ అభివృద్ధికి కీలకంగా వ్యవహరించేవారే కాబట్టి మహిళలు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.
ఈకార్యక్రమంలో పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకులు, మాజీ కౌన్సిలర్ ఆనీరేచల్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, రసూల్, గన్ని బ్యాగ్స్ సేక్ష మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిల్పా చేతుల ఇంటి పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 1వ వార్డు పరిదిలోని పీవీనగర్, హరిజన వాడలో ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి చేతుల మీదుగా ఆర్డీటీ సంస్థ ఆర్థిక సహకారం, హౌసింగ్ బోర్డు లోన్ ద్వారా కట్టించిన 60 పక్కా గృహాలను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే హరిజపేటలో 250 మందికి దాదాపు 12.5 లక్షల విలువగల 2.5 సెంట్ల ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఆర్డీటీ ద్వారా అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని త్వరలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా 1వ వార్డు పరిధిలోని హరిజనవాడ ప్రజలకు 250 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని, అయితే కేటాయించిన లేఅవుట్లో ఇళ్ల నిర్మాణాలు చేయకపోవడంతో ముళ్లకంపలతో అడవిని తలపించేలాగ ఉన్న స్థలాన్ని నేడు శుభ్రం చేయించి తిరిగి రెవెన్యూ అధికారులతో లేఅవుట్ వేయించి గతంలో ఎవరికైతే ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారో వారికి చెందిన ఆ స్థలాలను రెవెన్యూ రికార్డుల ఆధారంగా గతంలో ఇచ్చిన రీతిగానే 250 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆర్డీటి సంస్థ ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వచ్చారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలను, గెలుపు ఓటములను పరిగణలో తీసుకోకుండా అందరికి న్యాయం చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని అత్యధిక మెజారిటీ అందించాలని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మభూన్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, దేశం సుధాకర్ రెడ్డి వార్డు వైసిపి నాయకులు మాజీ కౌన్సిలర్స్ మునయ్య, కన్నమ్మ, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

మహాశక్తి పథకాలతో సంపూర్ణ మహిళాసాధికారిత సాకారం

విశాలాంధ్ర - బనగానపల్లె : ఆడది అబల కాదు..సబల అంటూ సమాజంలో ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అంటూ...అన్ని రంగాలలో దూసుకువెళుతున్న మహిళలను మహాశక్తి పథకాల ద్వారా మహారాణులుగా తీర్చిదిద్ది, సంపూర్ణ మహిళాసాధికారిత దిశగా తెలుగుదేశం పార్టీ ముందడుగు వేస్తుందని బీసీ ఇందిర రెడ్డి అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో ఘనంగా జరిగిన ఉమెన్స్ డే సెలబ్రేషన్స్‌లో ముఖ్య అతిథిగా బీసీ ఇందిర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఆటపాటలతో సందడి చేశారు. వివిధ పోటీలు నిర్వహించి మహిళలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా మహిళనుద్దేశించి బీసీ ఇందిరరెడ్డి ప్రసంగిస్తూ ప్రతి మహిళ చిరునవ్వుతో ఉండాలని, అప్పుడే వారి కుటుంబం ఆనందంగా ఉంటుందని అన్నారు. అలాగే ప్రతి మహిళ తాను కోరుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కుటుంబసభ్యులు సహకారం అందించాలని హితవు పలికారు. అనంతరం ఆటపాటలలో గెలిచిన మహిళలకు బీసీ ఇందిర రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఆద్యంతం సందడిగా సాగిన ఉమెన్స్ డే కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

నంద్యాల: ప్రపంచంలో అత్యంత శక్తివంతులు మహిళలేనని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మోర్చ నాయకురాలు స్వాతి, వాణీ, వహీదా, హసీనా తదితరులను ఆయన ఘనంగా సత్కరించి సన్మానించారు.

ఆర్టీసీ డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు టెర్నెకల్లు శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళా సాధికారత, సమానత్వం ఏర్పడి మహిళలను గౌరవించడం జరిగినప్పుడే స్త్రీకి దేశంలో పరిపూర్ణత్వం సాధించినట్లుగా భావించడం జరుగుతుందని తెలిపారు. స్త్రీలు ఈనాడు ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి వారి యొక్క గొప్పతనాన్ని చాటుకుంటున్నారన్నారు. ఉదాహరణకు ఝాన్సీ లక్ష్మీబాయి నుండి టెన్నిస్ క్రీడాకారిణి పి వి సింధు వరకు మనం చూస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఉన్నత స్థానాలను మీరు కూడా సాధించాలని మహిళా కండెక్టర్లకు ఆయన తెలియచేసారు.అలాగే డిపోమేనేజర్ అమర్నాథ్ మాట్లాడుతూ స్త్రీ ఒక తల్లి పాత్రను, చెల్లి పాత్రను, భార్య పాత్రను ఇలా ఎన్నో రకాలుగా మనకు అభిమానాన్ని, ప్రేమను తనకు కానీ మర్చిపోతూ ఎంతో ఆప్యాయంగా చూసుకుంటుంద న్నారు. అలాంటి స్త్రీ మూర్తిని మనం కూడా అలాగే గౌరవించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సూపర్ డెంట్ పంపాపతి మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు నివసిస్తారన్నారు. అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ ఒక గర్భిణీ స్త్రీ పడే బాధలు భరించడం ఎవరివల్లా కాదని, అలాగే మన ఇళ్లల్లో, బయట స్త్రీలు అందించే సేవలు గురించి కార్మికులకు తెలియ జేసి స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని కార్మికులకుతెలిపారు. అలాగే సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు, వివిధ సామాజిక ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో కూడా స్త్రీలు ఉన్నత స్థానాన్ని సాధించిన నాడే అసలైన మహిళా దినోత్సవం అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించు మహిళ కండెక్టర్లకు పర్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కండెక్టర్లు లక్ష్మీ, లలితమ్మ, సరోజమ్మ, శ్రీదేవి, జానకి, మల్లీశ్వరి, సీపీఐ టౌన్ కార్యదర్శి జి.రంగన్న, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గౌస్, ఖాందబాషా, తిపన్న, ఓబుళరెడ్డి, ఎల్లప్ప, వెంకటేష్, హెడ్ గార్డు నారాయణ, నరసప్ప, హనుమేష్, నాయక్, మద్దిలేటి, రంగనాథ్, అదోని వీరన్న, క్రిష్ణ, తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పతనావస్థలో ప్రజాస్వామ్యం- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్ కుమార్

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్యం పతనావస్థలో ఉందని, చైతన్యవంతమైన ఓటరు ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి, పూర్వ రాష్ట్ర ఎన్నికల అధికారి డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ పేర్కొన్నారు. నంద్యాలలో స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అనే అంశంపై శుక్రవారం జరిగిన రాష్ట్ర కళాజాతకు ముఖ్య అతిథిగా డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా తప్పుల తడకగా తయారైందని వాలంటీర్లను అధికార పార్టీకి తాబేదారులుగా మారి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎన్ని తప్పులు చేసైనా రాజ్యాధికారాన్ని పొందాలనే తపన నేడు కొనసాగుతుందని అన్నారు. గతంలో తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో 35 వేల దొంగ ఓట్లు వేయించారని, ఫోటోలు మార్ఫింగ్ చేసి ఎన్నికల ఘోరాలకు పాల్పడినారన్నారు. దేశ ఎన్నికల చరిత్రలో గతంలో ఎప్పుడూ ఇలాంటి దారుణాలు జరగలేదన్నారు.కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల విధులలో వాలంటీర్లను వినియోగించరాదని ఫిబ్రవరి 1న స్పష్టమైన ఆదేశాలిచ్చినా, ఫిబ్రవరి 14 వరకు రాష్ట్ర ఎన్నికల అధికారి స్పందించకపోవడం, కలెక్టర్లకు ఆదేశాలు పంపకపోవడం తప్పుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో ఒక శాతానికి మించి ఓట్ల పెరుగుదల ఉంటే తప్పులు జరిగినట్లు భావించాలని ఆంధ్రప్రదేశ్ లో అనేక నియోజక వర్గాలలో ఈ పరిస్థితి ఉంటే రాష్ట్ర ఎన్నికల అధికారి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. నేడు ప్రజల్లో నిశ్శబ్ద విప్లవాన్ని గమనిస్తున్నామని ప్రజా చైతన్యమే శ్రీరామరక్షని, ప్రజల శక్తిని ఏ దుష్టశక్తి ఆపలేదన్నారు. ఓట్ల దొంగలు ఉన్నారని మన ఓట్లను మనమే కాపాడుకొని సువరిపాలన, అభివృద్ధి అందించే పాలకులను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ప్రజా గాయకులు మహమ్మద్ మియ పాల్గొని ఓటరు చైతన్యం కోసం గజల్ గానం చేశారు. రంగం ప్రజా సాంస్కృతిక వేదిక ఆర్.రాజేష్ నేతృత్వంలోని రాష్ట్ర కళాజాత బృందం సభికులను ఆటపాటలతో ఆకట్టుకున్నారు ఓటర్లలో ఆలోచన కలిగించారు చైతన్యాన్ని రగిలించారు.

కళ్ళు ఉండి కూడా కబోదిలా మాట్లాడటం సరికాదు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : మండలంలో నూతనంగా ఓపెనింగ్ చేసిన షాది ఖానాను పర్యవేక్షించడం కోసం వచ్చిన మహమ్మద్ ఫరూక్ షుబ్లీ మాట్లాడిన మాటలకు ఆత్మకూర్ వైసీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్కే యూనిస్ భాష ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అసలు ఎవరు మీరు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ముస్లిం మైనారిటీల కోసం తన సొంత నిధుల నుంచి డబ్బులు ఖర్చుచేసి నూతనంగా షాది ఖానాను ప్రారంభించడం జరిగిందన్నారు. నూతనంగా ప్రారంభించిన షాదీ కానాలను పర్యవేక్షించదానికి వచ్చిన మీరు ఏమైనా లోటు పాట్లు ఉంటే మాకి చెప్పాలి కానీ మీకు ఇష్టం వచ్చినట్టు నోటికి వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్ మీర్ మాట్లాడుతూ కళ్ళు ఉండి కూడా కబోది లా మాట్లాడడం సమాంజసం కాదు కొత్త రేకులు ఎందుకు కారుతాయి అంటూ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే శిల్పా గత 20 ఏళ్ల ముస్లిం మైనారిటీల కళలను తీర్చిన గొప్ప మహనీయుడు షాది ఖానా కీ నిధులు రాని పక్షంలో కాంట్రాక్టర్ పని ఆపివేసిన సమయంలో కాంట్రాక్టర్ సివి నారాయణరెడ్డి తో మాట్లాడి నీకు నేనున్నాను ఎటువంటి లోటు జరిగినా నేను నీకు అండగా ఉంటాను అంటూ భరోసా ఇచ్చి షాది ఖానా పనులు పూర్తి చేయించారన్నారు. రంజాన్ పండగ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఇచ్చేవాళ్లు చాలామంది ఉంటారు.. అక్కడ వేలల్లో ఆత్మీయ సమ్మేళనం ప్రదేశంగా షాదిఖానను ఉపయోగించుకుంటారని రంజాన్ పండగ కంటే ముందుగానే ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జెసిఎస్ కన్వీనర్ సుల్తాన్ భాష, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ కళిముల్లా, వైఎస్ఆర్సిపి నాయకులు గౌస్ ఆజమ్, జాకీర్ హుస్సేన్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అత్యంత శక్తివంతులు మహిళలే

విశాలాంధ్ర- ఆత్మకూరు రూరల్ : వైసీపీ ప్రభుత్వంలో కొరవడిన మహిళా రక్షణను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు మాత్రమే పునరుద్ధరించగలరని టీడీపీ మహిళా నేతలు పేర్కొన్నారు. శుక్ర వారం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడారు.

ఆత్మకూరు టౌన్ : రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ ఆదేశాను సారం శుక్రవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు ఇందిరానగర్ ఏరియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ముష్తీ నూర్ మొహమ్మద్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గౌస్ మాలిక్, నాగన్న, మైనార్టీ నాయకులు నన్నా, ఖలీలుల్లా, జబీబుల్లా, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.
మహిళలు అన్నిరంగాల్లో ముందుకు రావాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డా. మారుఫ్ ఆసియా అన్నారు. శుక్రవారం అంతర్జాతియ మహిళా దినోత్సవం సందర్భంగా మెక్కా కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు.